
RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే
దిన పత్రిక




ఎడిటర్ : సిహెచ్. శివకుమార్  సంపుటి : 04  సంచిక : 214
ఆదివారం, జూలై 19, 2026 , పేజీలు - 4  వెల : 2/-

### ధరణిపై సిట్ తో విచారణ ఎల్ నినోపై హైఅలర్ట్
## తెలంగాణ మంత్రివర్గం నిర్ణయాలు

**హైదరాబాద్, జులై 18:** ఎల్ నినో ప్రభావం, రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులపై మంత్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణ చర్యలు తీసుకోవాలని తీర్మా నించారు. అలాగే.. ఈ ఆందోళనకర పరిస్థితులపై కేంద్రానికి లేఖ రాయాలని కూడా మంత్రివర్గం నిర్ణయిం చింది.వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మంచినీరు, సాగునీరు, విద్యుత్ రంగాల్లో తీసుకోవలసిన చర్యలపై మంత్రివర్గంలో సుదీర్ఘంగా చర్చించారు. ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో ప్రజాభవన్‌లో ఓ టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు. వ్యవసాయ శాఖ దీన్ని పర్యవేక్షిస్తుంది. ఈ




హెల్ప్ లైన్ ప్రతి రోజు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. టోల్ ఫ్రీ నంబర్.. 18001237157.తీవ్ర వర్షాభావ పరిస్థితులపై పూర్తి వివరాలతో కేంద్ర ప్రభుత్వానికి నివేదించి నష్టాన్ని అంచనా వేయడానికి ప్రత్యేక బృందాన్ని పంపించాలని కోరాలని భావించింది. ప్రత్యామ్నాయ ప్రణాళికల అమలుకు అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని మంత్రివర్గం కేంద్రాన్ని కోరుతూ ఓ తీర్మానాన్ని ఆమోదించింది. రాష్ట్రంలో ఎక్కడ కూడా 30- 35 శాతానికి మించి వర్షపాతం నమోదు కాలేదని ఈ సందర్భంగా పలువురు మంత్రులు ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఎక్కడే గానీ సాధారణ వర్షపాతం లేదని, ఈ పరిస్థితుల్లో అవసరమైన చర్యలు తీసుకోవడానికి అన్ని శాఖలు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్లు అప్రమ త్తంగా ఉండాలని, తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని ఆయన ఆదేశించారు.

### తెలంగాణలో ఆహార, ఔషధ కల్తీలపై ఉక్కుపాదం..
## గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్, జులై 18:** తెలంగాణలో ఆహార, ఔషధ కల్తీలను పూర్తిగా అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన చట్టాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో కల్తీల నియంత్రణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కల్తీ ఆహారం, నకిలీ ఔషధాల వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కల్తీకి సంబంధించిన సమాచారాన్ని ప్రజలు నేరుగా ప్రభుత్వానికి చేరవేసేలా ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చే విజిల్ బ్లోయర్ల వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు.

### వర్షాల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆలయాలలో
## వరుణయాగాలు
: మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, జులై 18:** తెలంగాణ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా సాధారణ వర్షపాతం కూడా నమోదు కాలేదు. ఈ క్రమ ంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలు సాగు నీటికి ఇబ్బంది పడే పరిస్థితి వచ్చి ంది. ప్రస్తుత వర్షా భావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు సాగుకు వెనకడుగు వేస్తున్నారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా వరుణ యాగాలుఅనేక గ్రామాలలో కప్పతల్లి పూజలు చేస్తున్నారు. వర్షాలు కురవాలని వరుణ యాగాలు చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా తెలంగాణ ప్రభుత్వం కూడా ఒక కీలక ఆధ్యాత్మిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాల కోసం ప్రముఖ దేవాలయాలలో ప్రత్యేకంగా వరుణ యాగాలు, శాంతి పూజలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు.రైతులు, ప్రజల కోసం నిర్ణయంతెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి ఊరటనిచ్చేలా, పేర్కొన్నారు.

### ఇప్పటిదాకా ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క..
## రేవంత్‌కు కేటీఆర్ వార్నింగ్

**సరూర్‌నగర్, జులై 18:** కాంగ్రెస్ మోసం చేసిన చోటే యువ సంగ్రామ సదస్సును ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈరోజు(శనివారం) సరూర్‌నగర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సంగ్రామ సదస్సుకు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇప్పటిదాకా ఒక లెక్క, ఇక నుంచి మరో లెక్క అంటూ సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. నెత్తురుడికిన యువత జంగ్ సైరన్ మోగిస్తోందన్నారు. యువత కదం తొక్కితే ఉద్యమాలు ఉప్పెనలయ్యాయని గుర్తు చేశారు. రేపటి తెలంగాణ నిర్మాతలు ఈ యువతే అని చెప్పుకొచ్చారు. మోసం చేసిన వారికి బుద్ధి చెప్పడానికే సమావేశం పెట్టినట్లు తెలిపారు. సరూర్‌నగర్ స్టేడియం సాక్షిగా యువతను కాంగ్రెస్ దగా చేసిందని విమర్శిం చారు. ఢిల్లీ నుంచి గాంధీలు వస్తే, గల్లీ నుంచి కల్తీ కాంగ్రెస్ వాళ్లు వచ్చారని మాజీ మంత్రి వ్యాఖ్యానించారు.
యూత్ డిక్లరేషన్ పేరిట యువతను నయవంచనకు గురిచేశారని



కేటీఆర్ మండిపడ్డారు. పాత కేటుగాళ్లు, కొత్త డూప్లికేట్ గాళ్లు కలిసి నకిలీ డిక్లరేషన్లు ఇచ్చారన్నారు. కాంగ్రెస్‌ను నమ్మి నిరుద్యోగ యువత మోసపోతోందన్నారు. యువతను నమ్మించి నట్టేట ముంచింది కాంగ్రెస్ అంటూ విరుచుకుపడ్డారు. తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలంటూ మోసం చేశారని ఆరోపించారు. తెలంగాణలో నోటిఫికేషన్లు లేవని.. లూటిఫికేషన్లు జరుగుతు న్నాయని వ్యాఖ్యానించారు. అశోక్‌నగర్‌లో రాహుల్‌గాంధీ అబద్ధపు మాటలు చెప్పారని ఆరోపించారు. రాహుల్‌కు తెలుగు రాదని, తెలంగాణ ప్రజల బాధలు అర్థం కావన్నారు.కొలువుల కు ంభమేళా అని.. కుంభకోణాల కుంభమేళా చేస్తున్నారని మాజీ మంత్రి ఆరోపించారు. కొలువులు అడిగితే యువతను పోలీసుల చేత కొట్టిస్తున్నారని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్ అంటూ అవినీతి సొమ్ముతో ప్రకటనలిచ్చారని.. ఇప్పుడు జాబుల్లేవని.. ప్రభుత్వం నుంచి ఉలుకులేదు, పలుకులేదంటూ విమర్శలు గుప్పించారు. రేవంత్ జాబులు నింపకుండా, రాహుల్ జేబులు నింపుతున్నారని ఆరోపించారు. అన్నదమ్ముల అల్మరాలను రేవంత్ నింపుతున్నారంటూ వ్యాఖ్యానించారు. హామీలపై ప్రజలు ప్రశ్నిస్తే అవహేళనగా మాట్లాడారని.. అవమానాలు, అవహే ళన లను ప్రజలు, యువత ఎప్పటికీ మర్చిపోరన్నారు. కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లకు ఉద్యోగ పత్రాలిచ్చి.. వ్యక్తం చేశారు.

### డీలిమిటేషన్-మహిళా బిల్లు కోసం
## ఆ 2 బిల్లులు వెనక్కి ?



**న్యూఢిల్లీ :** గత పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వ ండీలిమిటేషన్-మహిళా బిల్లును నెగ్గించు కునేం దుకు తీవ్రంగా ప్రయత్ని ం చింది. పార్లమెంట్ లో 2/3 వంతు మెజార్టీ తప్పనిసరి అని తెలిసి కూడా విపక్షాల్ని చీల్చేందుకు విఫలయత్నం చేసింది. చివరికి ఆ బిల్లులు గట్టెక్కకపోవడంతో ఆ తర్వాత మరింత దూకుడుగా విపక్షాల్ని చీల్చేపనిలో పడింది. ఇందులో చాలా వరకూ విజయం సాధించింది కూడా. దీంతో ఇప్పుడు డీలిమిటేషన్ - మహిళా బిల్లును నెగ్గించుకునేందుకు భారీ ప్లాన్ చేస్తోంది.ఇందులో భాగంగా ఈ కీలకమైన డీలిమిటేషన్- మహిళా బిల్లుకు ప్రాంతీయ పార్టీల బేషరతు మద్దతు సాధించుకునే క్రమంలో అడ్డుపడతాయని భావిస్తున్న ఇతర బిల్లుల్ని ఏదో రకంగా పక్కనబెట్టేస్తోంది. ఇప్పటికే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు సిద్దం చేసిన రెండు బిల్లుల్ని కేంద్రం తాజాగా ఉపసంహరించుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో ఒక వివా దాస్పద బిల్లు 'విక్సిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ పై వచ్చే సోమవారం జరగాల్సిన సంయుక్త కమిటీ సమావేశం రద్దు చేసింది. ఈ సమావేశంలో ఈ బిల్లుపై నివేదికను ఆమోదించాల్సి ఉంది. తీవ్రమైన నేరాలకు అరెస్టు అయిన మంత్రులను వరుసగా 30 రోజుల పాటు తొలగించాలని కోరుతూ ప్రవేశపెట్టిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లుపై నివేదిక ఆమోదాన్ని పార్లమెంట్ సంయుక్త కమిటీ వాయిదా వేసిన ఒక రోజు తర్వాత ఈ పరిణామం చోటు చేసుకుంది.

## రేషన్ లబ్దిదారులకు శుభవార్త..
### క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే చాలు!

**హైదరాబాద్, జులై 18:** తెలంగాణ రాష్ట్రంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి తెలంగాణ ప్రభుత్వం రంగం సిద్ధం చేసుకుంది. రాష్ట్రవ్యా ప్తంగా 1.05 కోట్ల కుటుంబాలకు క్యూఆర్ కోడ్ తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను సిద్ధం చేసింది. దీనికి సంబంధించిన ప్రింటింగ్ ప్రక్రియను పూర్తి చేసింది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్డుల పంపిణీ కి సంబంధించిన తేదీని త్వరలో ప్రకటించనున్నారు. క్యూఆర్ కోడ్ తో ఉన్న ఈ కార్డులను ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు పంపించారు.రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియకు రంగం సిద్ధంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముహూర్తం ఖరారు చేసిన వెంటనే కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభమవుతుంది. తెలంగాణ ప్రభుత్వం తొలిసారి డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు తరహాలో రేషన్ కార్డు రూపొందించింది.




దీనిపైన యజమాని పేరు, చిరునామా వంటి వివరాలు ఉంటాయి. ముఖ్యమంత్రి మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోటోలు కూడా ఈ కార్డు పైన ముద్రించబడి ఉన్నాయి.చిన్న సైజు డెబిట్, క్రెడిట్ కార్డు లాగా స్మార్ట్ రేషన్ కార్డుతెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత రేషన్ కార్డులను ఈ విధంగా చిన్న సైజు డెబిట్, క్రెడిట్ కార్డు లాగా తీసుకు రావడం ఇదే తొలిసారి. అక్క తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్ప టికే స్మార్ట్ రేషన్ కార్డులు అందించగా, తెలంగాణ రాష్ట్రం కూడా ఈ మేరకు స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వ డానికి రెడీ అవు తోంది.రేషన్ వారికి నేరుగా చేరే లా నిర్ణయంఈ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ తీసుకోవడం లబ్ధిదారులకు ఈజీ అవు తుంది. దీనిపై ఉన్న క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేయగానే రేషన్ లబ్ధి దారుల కుటుంబ వివరాలు, అప్పటివరకు తీసుకున్న రేషన్ తా లూకా వివరాలు కూడా ఉంటాయి. లబ్ధిదారులకు ఎక్కడ అన్యా యం జరగకుండా, అందిస్తుంది.


## ఏపీలో అప్పటికల్లా చెత్త లేకుండా చేస్తాం..

**అమరావతి :** అక్టోబర్ రెండో తేదీ నాటికి రాష్ట్రంలో చెత్త లేకుండా చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గుడివాడలో జరిగిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రబాబు.. చెత్త ద్వారా సంపద సృష్టించేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. స్వచ్ఛరథాల ద్వారా చెత్తను కొనుగోలు చేస్తున్నామని.. ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాల ద్వారా సంపద సృష్టికి పనిచేస్తున్నామని వివరించారు. ఈ క్రమంలోనే అక్టోబర్ రెండు నాటికి రాష్ట్రంలో చెత్త లేకుండా చేస్తామని ప్రకటించారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చెత్తరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. అక్టోబర్ రెండో తేదీ నాటికి రాష్ట్రంలో చెత్తలేకుండా చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. చెత్త నుంచి సంపద సృష్టే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గుడివాడలో శనివారం జరిగిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ వర్క్ మానిటరింగ్ సిస్టమ్‌ను పరిశీలించిన సీఎం.. అభివృద్ధి పనుల



పురోగతిని సమీక్షించారు. అనంతరం మెప్మా మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను తిలకించారు. వారి ప్రతిభను అభినందించారు. ఒక కుటుంబం -- ఒక పారిశ్రామికవేత్త కార్యక్రమం కింద మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించిన సీఎం.. మహిళా సాధికారతకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు.
ఓ స్టాల్ వద్ద వెదురుతో తయారు చేసిన టోపీని ధరించి కళాకారుల నైపుణ్యాన్ని అభినందించారు. అనంతరం గుంటూరు, నెల్లూరు చెత్త సేకరణ కోసం ఉద్దేశించిన ఎలక్ట్రిక్ ఆటోలను వర్చువల్‌గా ప్రారంభించారు. నెల్లూరు, కొండపల్లి, బేతంచర్ల, కమలాపురం, బద్వేల్, ఏలేశ్వరం, నర్సీపట్నం, పెద్దాపురం ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 8 ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఉత్తమ పనితీరు కనబరిచిన వారికి చంద్రబాబు పురస్కారాలను ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడిన చంద్రబాబు.. అక్టోబర్ 2 నాటికి చెత్తలేకుండా చేస్తామన్నారు. మే 23 నుంచి జూన్ 20వ తేదీ వరకూ ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. ఆగస్టు 26 నాటికి రాష్ట్రంలో మరో1140 ఈ-ఆటోలు అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. రూ.528 కోట్ల ఖర్చుతో108 సమగ్ర ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. స్వచ్ఛరథాల ద్వారా చెత్తను కొనుగోలు చేసి నిత్యావసర వస్తువులు అందిస్తున్నామని.. ఇందుకోసం ఇప్పటి వరకూ రూ.16 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అలాగే రాబోయే రోజులలో ఎవరి ఇంటిపై వారే కరెంట్ తయారుచేసుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## ట్రంప్ కు ఇరాన్ భారీ షాక్



**అమెరికా:** ఇరాన్ దివంగత సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల వేళ తిరిగి మొదలైన ఉద్రిక్తతలు ఇప్పుడు అమె రికాను మరోసారి యుద్ధ రంగంలోకి లాగుతున్నాయి. తమ సుప్రీం లీడర్ హత్యకు ప్రతీకారం తీర్చుకు ంటా మని ఇరాన్ చేసిన ప్రకటన, ఆ తర్వాత హార్ముజ్ జలసంధిలో నౌకలపై మొదలైన దాడు లు, అనంతరం సీజ్ ఫైర్ ఒప్పందం ముగిసి నట్లేనని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు పరిస్థితిని మళ్లీ మొదటికి తెచ్చేశాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ ఇవాళ కీలక ప్రకటన చేసింది.అమెరికాతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ప్రకారం కాల్పుల విరమణకు సంబంధించిన అన్ని అంశాల్ని నిలిపివేస్తున్నట్లు ఇరాన్ ఇవాళ ప్రకటించింది. దీంతో అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ ఒప్పందం ఇకపై అమలులో లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంకేతాలు ఇచ్చిన కొద్ది రోజులకే ఇరాన్ ఈ ప్రకటన చేసింది. నాటూ సదస్సు సందర్భంగా ట్రంప్.. నా దృష్టిలో ఆ ఒప్పందం ముగిసిపోయింది. ఇరాన్ తో పనిచేయడం తన కు ఇష్టం లేదని తేల్చేశారు. అంతేకాకుండా ఇరాన్ నాయకత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ వారు నీచమైనవారు, వికృత మనస్తత్వం కలిగినవారు, నడిపిస్తున్నారు.

# ‘షూరిఫై’ సౌజన్యంతో చేగుంట విద్యార్థులకు బ్యాగులు: డిగ్రీ కాలేజీపై మంత్రి కీలక ప్రకటన

**- చేగుంటకు డిగ్రీ కాలేజీ మంజూరు విద్యార్థుల భవితకు మంత్రి వివేక్ భరోసా**







**చేగుంట జులై 18 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం, చేగుంట పట్టణ కేంద్రంలోని పీ ఎం శ్రీ జిల్లా పరిషత్ హైస్కూల్లో ‘షూరిఫై ఇండియా సంకల్ప్ ఆర్గనైజేషన్’ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేసే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి, మెదక్ జిల్లా ఇన్చార్జ్ గడ్డం వివేక్ వెంకటస్వామికి చేగుంట గ్రామపంచాయతీ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ శాలువాతో ఘనంగా సత్కరించి, సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు క్రమశిక్షణతో, కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నతమైన లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇక్కడి పాఠశాలలు ఎంతో నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని, విద్యా రంగంలో సేవలందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కోరినట్లుగా, చేగుంట ప్రాంత విద్యార్థుల ఉన్నత చదువుల కోసం త్వరలోనే ఇక్కడ ఒక ప్రభుత్వ డిగ్రీ కాలేజీని కచ్చితంగా మంజూరు చేస్తామని మంత్రి బహిరంగంగా హామీ ఇచ్చారు. ప్రస్తుత బడ్జెట్లో ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.?కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పేద ప్రజలందరికీ ఉన్నత విద్య అందాలనేది తన తండ్రి, మాజీ శాసనసభ్యులు చెరుకు ముత్తం రెడ్డి ఆశయమని ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. డిగ్రీ కాలేజీ నిర్మాణానికి చేగుంటలో ఒక ఎకరం స్థలం సిద్ధంగా ఉందని, ప్రభుత్వం పర్మిషన్ ఇస్తే వచ్చే ఏడాది నుంచే క్లాసులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు. షూరిఫై ఇండియా ఆపరేషన్స్ హెడ్ రామకృష్ణ మాట్లాడుతూ.. తమ సంస్థ సీఎస్ఆర్ (జూ=) ప్రోగ్రామ్ కింద, సంస్థ సభ్యుడు తొడుపునూరి విజయ్ సహకారంతో విద్యార్థులకు ఉచితంగా బ్యాగులను పంపిణీ చేసినట్లు తెలిపారు. తాను చదువుకున్న ప్రభుత్వ పాఠశాల వేదికపైనే మార్కెట్ కమిటీ ఛైర్మన్గా నిలబడి మాట్లాడటం తనకు ఎంతో గర్వాన్ని ఇచ్చిందని తాడేపు వెంగళరావు భావోద్వేగంగా పేర్కొంటూ, స్కూల్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఉప సర్పంచ్ రఫీ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఆర్డీవో బావ య్య,ఎంఈఓ నీరజ, షూరిఫై డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు, గ్రామ పాలకవర్గ సభ్యులు,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న ఉదయ్ కుమార్ కుటుంబానికి కంటా తిరుపతి రెడ్డి ఆర్థిక సాయం



**మెదక్ టుడే న్యూస్ జూలై 18మెదక్ జిల్లా రిపోర్టర్ పి. దుర్గేష్ గౌడ్**

మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఆర్కేలా గ్రామానికి చెందిన చిట్యాల ఉదయ్ కుమార్ ఇటీవల ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ కంటా తిరుపతి రెడ్డి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ ఆర్థిక సహాయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఇలాంటి క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మామ మృతికి చెరుకు శ్రీనివాస్ రెడ్డి నివాళి



**చేగుంట జూలై 18 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలంచేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మామ ఇటీవల మరణించిన విషయం తెలిసి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి శనివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మాసుల శ్రీనివాస్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో చేగుంట ఏఎంసీ ఛైర్మన్ తాడేశీ వెంగళరావు,చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మెదక్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రజనకు ప్రవీణ్ కుమార్ ,డీసీసీ జనరల్ సెక్రటరీ భాగ్యరాజ్,పాక్స్ ఛైర్మన్ మ్యకల పరమేష్,రాంపూర్ మాజీ సర్పంచ్ కాశబోయిన భాస్కర్,యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్,జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,తరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా’తో అండగా ఉంటాం: మెట్ట పంటలతో లాభాలు పొందండి - మంత్రి వివేక్

**“వర్షాలు తక్కువ.రైతులు మెట్ట పంటల వైపు దృష్టి సారించాలి”**

**- శాస్త్రవేత్తల సూచనల ప్రకారం సాగు విధానాలు మార్చుకోవాలి**








**చేగుంట జూలై 18 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం చేగుంట రైతు వేదికలో ఎల్ నినో పై వ్యవసాయ శాఖ అవగాహన సదస్సుల ద్వారా విస్తృత ప్రచారం తెలంగాణ రాష్ట్ర, మంత్రివర్యులు కార్మిక, ఉపాధి ,గనుల, పారిశ్రామిక, భూగర్భ వనరుల శాఖ మరియు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ఎల్ నినో వాతావరణ పరిస్థితులు ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షాలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న మేరకు ఈ పరిస్థితుల్లో రైతాంగం సాంప్రదాయ సాగు చేయకుండా, మారుతున్న ప్రకృతి సవాళ్లకు అనుగుణంగా అప్రమత్తం కావాలి. అధిక నీటి వినియోగం ఉండే పంటల జోలికి వెళ్లకుండా, తక్కువ నీటి అవసరాలతో చేతికొచ్చే ప్రత్యామ్నాయ మెట్ట పంటల వైపేదృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు, కార్మిక, ఉపాధి ,గనుల, పారిశ్రామిక, భూగర్భ వనరుల శాఖ మరియు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షపాతి అని, ఇప్పటికే ‘రైతు భరోసా’ అందించి అన్నదాతలకు అండగా నిలిచామని స్పష్టం చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తూ సాగు విధానాల్లో మార్పులు చేసుకోవడం అత్యంత ఆవశ్యకమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు జిల్లాలో అనుకున్నంత వర్షపాత నమోదు కాలేదని భూగర్భ జలాలు వరి పంటకు అనుకూలంగా లేకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం మొదటి నుంచి ఎల్ నినో ప్రభావం ఉంటుందని రైతులకు విస్తృత ప్రచారం కల్పించిందన్నారు. అవగాహన లేమితో వరి పంటను పండిస్తున్నారని ఇప్పటికైనా ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలపై మొగ్గు చూపాలన్నారు. అంతకుముందు రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు చేయాలంటే వారికున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు కోతులు బెడద ఎక్కువగా ఉందని, ఆరుతడి పంటలపై సబ్సిడీ విషయంలో సానుకూల దృష్టితో వ్యవహరించాలని మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా రైతులు సమావేశ వేదికగా తమ వాదనలను మంత్రివర్యులకు విన్నవించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూవరి వద్దు ప్రత్యామ్నాయ పంటలే ముద్దు అని నినాదంతో జిల్లాలో రైతులకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని ఇప్పటికే అనేక సదస్సులలో రైతులకు చెప్పడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఆదేశించిన మేరకు జిల్లాలోని అన్ని రైతు వేదికలలో ఎల్ నీనో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. రైతులందరూ వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు పాటిస్తూ ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపాలని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో బావయ్య, చేగుంట ఎమ్మార్వో,డి డబ్ల్యు ఓ హేమ భార్గవి, జిల్లా వ్యవసాయ అధికారి, ప్రజా ప్రతినిధులు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ నేత సాబేర్ ఇంట మంత్రి వివేక్ ఆత్మీయ సన్మానం



**చేగుంట జూలై 18 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండల పర్యటనలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాబేర్ ఆహ్వానం మేరకు వారి నివాసానికి వెళ్లిన రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి, మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సాబేర్ మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, సీనియర్ నాయకులు పార్టీకి వెన్నెముక లాంటి వారని, వారి సేవలను, అనుభవాన్ని పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని అన్నారు. కార్యకర్తలను, నాయకులను కలుపుకొని పోతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని చెరుకు శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఏఎంసీ ఛైర్మన్ తాడెం వెంగళరావు,ఏఎంసీ డైరెక్టర్లు, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో జోరుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు

**- ఒకే రోజులో వంద మందికి పైగా సభ్యుల నమోదు**

**- తెలంగాణ గవర్నర్ లక్ష సభ్యత్వ లక్ష్యానికి షాద్‌నగర్ నుంచి విశేష స్పందన.. భవాని ఐ కేర్ సెంటర్ లో..మరియు**

**- చైతన్య పాలీక్లినిక్ అండ్ డెంటల్ హాస్పిటల్‌లోనూ కొనసాగుతున్న సభ్యత్వ నమోదు**



**(స్పెషల్ కరస్పాండెంట్)షాద్‌నగర్,జూలై,18,మెదక్ టుడే న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేపట్టిన లక్ష సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఎంసీ సభ్యుడు మామిడి భీమిరెడ్డి ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. లయన్ రెడ్యానాయక్ భవాని ఐ కేర్ సెంటర్ ఆవరణంలో నిర్వహించిన ప్రత్యేక సభ్యత్వ నమోదు శిబిరంలో ఒకే రోజులో వంద మందికి పైగా నూతన సభ్యులను నమోదు చేసినట్లు మామిడి భీమిరెడ్డి తెలిపారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలకు సామాజిక వర్గాలన్నీ అండగా నిలవడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా మాజీ ఎంసీ సభ్యులు డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, గోవా ఆంజనేయులు, మామిడి దామోదర్ రెడ్డి సమన్వయంతో నిర్వహించారు. అలాగే లయన్ డాక్టర్ రెడ్యానాయక్, ల్యాబ్ టెక్నీషియన్ రాజశేఖర్, సందీప్ తదితరులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేశారు. అదేవిధంగా చైతన్య పాలీక్లినిక్ అండ్ డెంటల్ హాస్పిటల్లో కూడా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుండగా, సేవాభావం కలిగిన ప్రజలు అధిక సంఖ్యలో సభ్యత్వం పొందాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని విజయవంతం చేయడంలో షాద్‌నగర్ ప్రజలు విశేషంగా సహకరిస్తుండటం అభినందనీయమని నిర్వాహకులు తెలిపారు.

# చేగుంట పీహెచ్ సి వైద్యాధికారిగా డాక్టర్ సౌజన్య బాధ్యతల స్వీకరణ



**చేగుంట జూలై 18 మెదక్ టుడే న్యూస్**

చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ( పి హెచ్ సి ) వైద్యాధికారిగా డాక్టర్ సౌజన్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ వైద్యాధికారిగా పనిచేసిన డాక్టర్ అనిల్ కుమార్ ను తూప్రాన్ ఇన్చార్జి డిప్యూటీ డీఎంహెచ్‌వోగా నియమించారు. దీంతో వెల్దుర్తి పీహెచ్‌సీలో పనిచేస్తున్న డాక్టర్ సౌజన్యను చేగుంటకు డిప్యూటేషన్‌పై నియమించినట్లు అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా పి హెచ్ సి సిబ్బంది నూతన వైద్యాధికారి డాక్టర్ సౌజన్యను, బదిలీపై వెళ్తున్న డాక్టర్ అనిల్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత:



**చిట్యాల, జులై 18 :** చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000–2001లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అంతా కలిసి విద్యార్థుల సౌకర్యార్థం ప్రింటర్ను బహుమానంగా అందజేశారు. అలాగే తమతో పాటు కలిసి చదువుకున్న స్నేహితులు అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతేకాకుండా పూర్వ విద్యార్థి గోపాల్ రెడ్డి 2 లక్షల రూపాయల నిధులతో విద్యార్థులకు మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించి వాటిని వినియోగంలోకి తీసుకురావడం జరిగింది. అలాగే గ్రామ మాజీ సర్పంచ్ మర్రి జలంధర్ రెడ్డి గత విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో మొదటి, రెండు ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు 8000 రూపాయలను బహుమానంగా అందించారు. గ్రామానికి చెందిన కందిమల్ల మహేందర్ రెడ్డి పాఠశాలకు మూడు కంప్యూటర్ సిస్టమ్స్ బహుమానంగా అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పీఠం శ్రీధర్, గ్రామ సర్పంచ్ కాటం వెంకటేష్, ఉప సర్పంచ్ ఓర్సు సైదులు, పాఠశాల మాజీ ఎస్ఎంసి వైస్ చైర్మన్ నీలకంఠ నరేష్, పూర్వ విద్యార్థులు ఏర్పుల భాస్కర్, ఎడ్ల నరేష్, పోషబోయిన యాదయ్య, మునుకుంట్ల రాజు, ఏర్పుల మురళి, తొలిసూరి నాగేష్, నుతి సత్యనారాయణ, జుంజు రాజు, తాటి జానయ్య, ఎస్. రామకృష్ణ, ఏర్పుల రవి తదితరులు పాల్గొన్నారు...

# పురాతన ,వారసత్వ సంపదకు నిలయం మెదక్ జిల్లా

**- మా అసోసియేషన్ అధ్యక్షుడుసినీ నటుడు మంచు విష్ణుకు ఘన స్వాగతం**









**మెదక్ టుడే న్యూస్ జులై 19,మెదక్ రిపోర్టార్ పి దుర్గేష్ గౌడ్**

జిల్లా లో టూరిజం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మంచు విష్ణ ఏడుపాయలకు చేరుకోగానే అదనపు కలెక్టర్ నగేష్ మొక్క ను అందించి స్వాగతం పలికారు. ఏడుపాయల ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మత గుడిలోకి తీసుకెళ్లరూ.సినీ నటుడు మంచు విష్ణ ఏడుపాయల వన దుర్గ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన, అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు.ఆలయ చరిత్ర , ప్రాముఖ్యాన్ని అదనపు కలెక్టర్ నగేష్ మంచు విష్ణ కు వివరించారు. అనంతరం చారిత్రక నేపథ్యం కలిగిన మెదక్ ఖిల్లాను సందర్శించి దాని చరిత్రను జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడినుండి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మెదక్ సీఎస్ఐ కేథడ్రల్ చర్చిని సందర్శించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ...పురాతన ,వారసత్వ సంపదకు నిలయం మెదక్ జిల్లా అన్నారు. మన చరిత్ర గురించి పుస్తకాల్లో చదివాం,ఎన్నో విన్నాం కానీ చూసింది చాలా తక్కువ అని సినీ నటుడు మంచు విష్ణ పేర్కొన్నారు.. మనకున్న చరిత్ర 95% ప్రపంచంలో వేరే దేశాలకు ఎవరికి లేదు అన్నారు..ఆ చరిత్రను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.. ఇక్కడున్న జిల్లా యంత్రాంగం మెదక్ జిల్లాలో ఉన్నటువంటి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ కూడా తయారు చేసినట్టు తెలిపారు.మెదక్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలతో పాటు, చారిత్రిక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి.. వాటిని కాపాడుకోవాలి.. హైదరాబాద్ నుంచి మెదక్ కు కూతవేటు దూరంలో ఉన్న చారిత్రక పర్యాటక ప్రాంతాన్ని చూడకపోవడం సిగ్గుచేటు అనిపించింది అన్నారు. మన చరిత్రను మనం తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది అన్నారు .. భవిష్యత్తులో నేను నటించే సినిమాలో కానీ ప్రొడ్యూస్ చేసే సినిమాలో అయినా మెదక్ నుంచి ఒక సినిమాకు అవకాశం ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం శాఖ అధికారి రమేష్,మున్సిపల్ కమిషనర్ నవీన్ ,మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్,కౌన్సిలర్లు, డి ఎస్ పి ప్రసన్న కుమార్, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు .

# అర్హులైన గీత కార్మికులందరికీ పెన్షన్లు ఇవ్వాలి:



**చిట్యాల, జులై 18**

అర్హులైన కల్లు గీత కార్మికులందరికీ పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పాములు అచ్చాలు డిమాండ్ చేశారు. శనివారం కేంద్రంలో జరిగిన కల్లుగీత కార్మిక సంఘం మండల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కల్లుగీత సంక్షేమం కోసం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కట్టగూరి శ్రీను, మామిడి హనుమంతు, ఊడుగు సత్తయ్య, బండారు వెంకన్న, మీనయ్య, ముత్తయ్య, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు..

# చేగుంట ఎస్సీ కాలనీకి మహర్దశ 10 లక్షలతో డ్రైనేజీ పనులకు శ్రీకారం

**- ఎస్సీ కాలనీ వాసుల చిరకాల కోరిక నెరవేరింది**

**డ్రైనేజీ పనులు ప్రారంభించిన సీఎస్ఆర్**



**చేగుంట జులై 18 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలంచేగుంట గ్రామశీ ఎస్సీ కాలనీలో రూ.10 లక్షల నిధులతో మంజూరైన డ్రైనేజీ నిర్మాణ పనులను దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి,చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ కలిసి శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, “ప్రజా ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్దే మా ప్రధాన లక్ష్యం. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నాం. ఈ డ్రైనేజీ నిర్మాణంతో కాలనీ వాసుల చిరకాల సమస్య తీరనుంది. నాణ్యతతో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం” అని తెలిపారు.సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ మాట్లాడుతూ, కాలనీ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేగుంట ఏఎంసీ ఛైర్మన్ తాడెం వెంగళరావు, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రజనకు ప్రవీణ్ కుమార్, డీసీసీ జనరల్ సెక్రటరీ భాగ్యరాజ్,ఏఎంసీ డైరెక్టర్లు స్టాలిన్ నర్సింలు, మొజామిల్,దొంతి రెడ్డి బాల్ రెడ్డి, అన్నం ఆంజనేయులు, మండల కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్, మహేష్, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్ గ్రామ వార్డు సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయిత పరంజ్యోతి, పుర్ర ఆగం, సంద్రుగు శ్రీకాంత్, కౌంశెట్టి సతీష్ నలీల్ వివిధ గ్రామ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 50 క్వింటాళ్ల ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యం స్వాధీనం


**:- గోదావరిఖని - 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో**



**రామగుండం,జులై 18** (రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని--2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసినట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్/నార్కోటిక్ బృందాలు శనివారం 8 ఇంక్లైన్ కాలనీలోని సంతోష్‌నగర్‌లో ఆకస్మిక దాడులు నిర్వహించాయి.ఈ దాడుల్లో సుమారు 50 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ సుమారు రూ.2.25 లక్షలు ఉంటుందని అంచనా వేశారు.ఈ ఘటనకు సంబంధించి మోతె కనుకయ్య (25), బేగంపేట గ్రామం, రామగిరి మండలానికి చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.అదుపులోకి తీసుకున్న నిందితుడిని, స్వాధీనం చేసుకున్న పీడీఎస్ బియ్యంతో పాటు తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం గోదావరిఖని--2 టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులకు అప్పగించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరుద్యోగుల శాపం.. 2028లో గులాబీ జెండా ఎగురుతుంది: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి







**పటాన్ చెరు, జూలై 18: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ఉద్యోగాల గురించి అడిగిన వారిపైనే తిట్ల పురాణం అందుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ దురాహంకారానికి నిదర్శనమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని సరూర్ నగర్ స్టేడియంలో జరిగిన ‘యువ సంగ్రామ సదస్సు’లో పాల్గొనేందుకు పటాన్చెరు నుంచి ఎమ్మెల్యే జిఎంఆర్ నేతృత్వంలో సుమారు 1,200 వాహనాలతో భారీ ర్యాలీ తరలివెళ్లింది.

**ఏమిటీ “యూత్ డిక్లరేషన్” దగా?**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. 2023లో ఇదే సరూర్ నగర్ వేదికగా ప్రియాంక గాంధీ ప్రకటించిన ‘యూత్ డిక్లరేషన్’ను నమ్మి యువత కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. రెండున్నర ఏళ్లు గడుస్తున్నా జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా, అడిగిన నిరుద్యోగులను ఉద్దేశించి “ఎండ్రిన్ తాగి చావాలి” అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం అత్యంత దారుణమని ఆయన మండిపడ్డారు.

**రాహుల్ గాంధీకి సూట్‌కేసులే లక్ష్యం:**

“ఓటు కొట్టు.. జాబ్ పట్టు” అని ఊదరగొట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, నేడు ఉద్యోగాల కల్పనలో పూర్తిగా విఫలమైందని జిఎంఆర్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి, ఢిల్లీకి రాహుల్ గాంధీకి సూట్‌కేసులు పంపడంలోనే సీఎం రేవంత్ రెడ్డి గోల్డ్ మెడల్ సాధించారని విమర్శించారు.

**2028లో గులాబీ విజయం ఖాయం:**



అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కె. చంద్రశేఖర రావు (కెసిఆర్) నాయకత్వంలో 2028లో రాష్ట్రంలో తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని, యువతకు, విద్యార్థులకు సువర్ణ యుగం మళ్ళీ వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఈ భారీ ర్యాలీని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద ఎమ్మెల్యే జిఎంఆర్ జెండా ఊపి ప్రారంభించగా, పటాన్చెరు పురవీధుల గుండా ఓఆర్ఆర్ వరకు వేలాది మంది కార్యకర్తలతో హోరెత్తింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువజన, విద్యార్థి, మహిళా మరియు కార్మిక సంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బీరంగూడలో అక్రమ షెడ్ల తొలగింపు: జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం ఉక్కుపాదం!











**అమీన్ పూర్, జూలై 18:మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

అమీన్ పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమ షెడ్లు, నిర్మాణాలపై జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం ఉక్కుపాదం మోపింది. శనివారం ఏసీపీ ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది జేసీబీల సాయంతో ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రసాద్ మాట్లాడుతూ.. "అక్రమంగా షెడ్లు నిర్మించిన షాపు యజమానులకు ఇప్పటికే పలుమార్లు నోటీసులు ఇచ్చి హెచ్చరించాం. అయినప్పటికీ వారు స్పందించకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఈ చర్యలు చేపట్టాము. మున్సిపాలిటీ నుంచి జీహెచ్ఎంసీగా మారిన తర్వాత నిబంధనలు చాలా కఠినంగా ఉంటాయి. అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు. ప్రతి శనివారం ఈ కూల్చివేత ప్రక్రియ కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కూల్చివేత కార్యక్రమంలో టి పి బి ఓ రోహన్ ఠాకూర్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు..

# ఎస్ఐఆర్ నియోజకవర్గ ఇంచార్జీలతో ఎమ్మెల్యే వీడియో కాన్ఫరెన్స్



**రామగుండం,జులై 18:-**

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి నియోజకవర్గ ఇంచార్జీలతో ఎస్ఐఆర్ అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టు 3వ తేదీ వరకు మాత్రమే గడువు ఉన్నందున ఎస్ఐఆర్ ప్రక్రియను అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి ప్రతి ఒక్క ఓటరును వ్యక్తిగతంగా సంప్రదించాలని,అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఫారాలను పరిశీలించి పూర్తి చేయాలని, బూత్ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతిరోజూ పురోగతిని సమీక్షిస్తూ నిర్ణీత గడువులోపు ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఇంచార్జీలకు దిశానిర్దేశం చేశారు.

# గ్రామానికి సేవ చేయడమే నా లక్ష్యం

## - సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



**తుర్కపల్లి , జులై 18 :**

జిల్లాలోని అగ్రగామిగా నిలిచేందుకు అభివృద్ధికి గ్రామస్తులు ప్రతి ఒక్కరు సహకరించాలని స్థానిక సర్పంచ్ రాగుల లక్ష్మి రామచంద్రయ్య అన్నారు. శనివారం ఇంద్రనగర్ గ్రామంలో సిసి రోడ్డు పనులను ఆమె ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ, గ్రామాన్ని జిల్లాలోంచిందుకే తమ సయ శక్తుల కృషి చేస్తున్నట్టు తెలిపారు. గ్రామస్తులు సంక్షేమ అభివృద్ధి పనులకు సహాయ సహకారాలు అందించి గ్రామ ప్రజలకు సేవలు అందించాలని లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద 10 లక్షల రూపాయలు మంజూరు కావడంతో అట్టి నిధులతో సిసి రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిపరిచే విధంగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లపు యాదలక్ష్మి రాములు, వార్డు సభ్యులు గుర్రాల ప్రశాంత్, డాగ్ నాగేష్, మోర శ్రీను ,మోర శిరీష, మోర విజయలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సుల్తాన్‌పూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం: ఇద్దరు దుర్మరణం







**అమీన్‌పూర్, జూలై 18: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) సుల్తాన్‌పూర్ వద్ద ఈరోజు సాయంత్రం 5 గంటల సమయంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అతివేగం కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు.

**ప్రమాదం ఇలా జరిగింది:**

పటాన్‌చెరు వైపు వెళ్తున్న ఫార్చ్యూనర్ కారు, సుల్తాన్‌పూర్ ఎగ్జిట్ సమీపంలోకి రాగానే అదుపు తప్పింది. వేగంగా వెళ్తున్న ఆ కారు మొదట రోడ్డు మధ్యలో ఉన్న విభజకను (డివైడర్‌ను) బలంగా ఢీకొట్టి, అదుపు తప్పి పల్టీలు కొడుతూ ఎదురుగా ఉన్న రోడ్డుపైకి దూసుకెళ్లింది. అదే సమయంలో బొల్లారం వైపు వెళ్తున్న ఎంజీ ఆస్టర్ ఎలక్ట్రిక్ కారును, ఆ వెనుకే వస్తున్న టాటా నెక్సాన్ కారును అతివేగంతో వచ్చి ఢీకొట్టింది

**ఇద్దరి ప్రాణాలు బలి:**

ఈ ఘటనలో ఫార్చ్యూనర్ కారులో ప్రయాణిస్తున్న ఒక వ్యక్తి, టాటా నెక్సాన్ కారులో డ్రైవర్ పక్కన కూర్చున్న వ్యక్తి తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మరణించారు. ఎంజీ ఆస్టర్ ఎలక్ట్రిక్ కారులో ఉన్న నలుగురు ప్రయాణికులు అదృష్టవశాత్తు ప్రాణాపాయం నుండి బయటపడగా, వారి వాహనం మాత్రం పూర్తిగా దెబ్బతిన్నది. మిగిలిన వాహనాల్లో ప్రయాణిస్తున్న పలువురికి తీవ్ర గాయాలయ్యాయి.

మృతుల వివరాలు

శివ నాగరాజు (43): నాగోల్, బండ్లగూడలోని ఆనంద్ నగర్ నివాసి. (టాటా నెక్సాన్ వాహనంలో ప్రయాణిస్తున్నారు). కైలాష్ రామ్ (27): రాజస్థాన్‌కు చెందిన విద్యార్థి. (ఫార్చ్యూనర్ వాహనంలో ప్రయాణిస్తున్నారు). సమాచారం అందుకున్న అమీన్‌పూర్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అంతా అవినీతే: ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల, జూలై 18 ):**

బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అంత అవినీతే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. పిలాయిపల్లి, ధర్మారెడ్డి పల్లి కాలువల పునర్నిర్మాణం కోసం నాటి సీఎం కేసీఆర్ మంజూరు చేసిన 280 కోట్ల రూపాయలు ఎక్కడ పోయాయో, ఏమయ్యాయో అతి గతి తెలియకుండా ఉందని ఆరోపించారు. శనివారం చిట్యాల మండలంలోని బొంగోని చెరువు గ్రామంలో 63 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సభ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆనాడు నేనుకూడా ఎమ్మెల్యేగా ప్రభుత్వంలో ఉన్నప్పటికీ అట్టి నిధులు ఏమయ్యాయో తనకు కూడా తెలియదన్నారు. పొద్దున లేచిన దగ్గర్నుంచి బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వ పై అర్థంలేని, పసలేని ఆరోపణలు చేయడమే తప్ప వేరే పని లేదని, అర్థం లేని ఆరోపణలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని 10 ఏళ్ల కాలంలో సంక్షేమ పథకాల పేరిట అవినీతి, దోపిడి చేశారని ఆయన దుయ్యబట్టారు. బొంగుని చెరువు గ్రామానికి పిలాయిపల్లి కాలువ నీటిని అందించడంతో పాటు త్రాగునీటి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయిస్తానన్నారు. అలాగే ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటామనే అర్హులందరికీ మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టే నాటికి 8 లక్షలు కోట్లు అప్పు ఉందని రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో నడిపిస్తూ హామీల అమలుకు కృషి చేస్తున్నాడన్నారు. ఇప్పటివరకు 70 వేల ఉద్యోగాలను ఇచ్చామని ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల ఉద్యోగాలు కచ్చితంగా ఇచ్చి తీరుతామని అన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, వడ్డీ లేని రుణాలు, ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు అమలు చేస్తూ సంక్షేమ ప్రభుత్వంగా అన్ని వర్గాల చేత గుర్తింపు పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, గ్రామ సర్పంచ్ కట్ట ఆశయ్య, ఉప సర్పంచ్ సామిడి సాయి కృష్ణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రఘుమా రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కాటన్ వెంకటేశం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, నాయకులు పాటి నర్సిరెడ్డి, ఎద్దులపురి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి తాటికొండ లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు..

# ప్రకటన: భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగిన లక్ష పుష్పార్చన

**గుమ్మడిదల, జూలై 18:**
**(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా, గుమ్మడిదల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో ఈరోజు లక్ష పుష్పార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమం గురించి ఆలయ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం... స్వామివారి అనుగ్రహం కోసం, లోక కళ్యాణార్థం భక్తుల భాగస్వామ్యంతో ఈ విశేష పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య, భక్తులు భక్తిపారవశ్యంతో స్వామివారికి లక్ష పుష్పాలతో అర్చన చేశారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తుల నామస్మరణతో, పూల సుగంధాలతో మార్మోగిపోయింది.

ఈ సందర్భంగా ఆలయ అధికారులు మాట్లాడుతూ, "భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశామని, స్వామివారి కృపతో లక్ష పుష్పార్చన కార్యక్రమం దిగ్విజయంగా పూర్తయింది. ఈ విశేష పూజలో పాల్గొన్న భక్తులందరికీ స్వామివారి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకుంటున్నాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, ఆలయ సిబ్బంది






మరియు పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..